క్లుప్తంగా

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక



దేవరుప్పుల: సీఎం కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు బీఆర్ఎస్‌కు పట్టంకట్టాలని మంత్రి దయాకర్‌రావు సూచించారు. సోమవారం మండలంలోని పెద్దతండా (పడమటి తండా) గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువకులు ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు, వర్కింగ్ ప్రెసిడెంట్, ప్రధాన కార్యదర్శులు దయాకర్, రాంసింగ్, చింత. రవి,.గ్రామ ఇన్‌చార్జ్ మాజీ ఎంపీపీ కొల్లూరి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

సీడీ ఆవిష్కరణ

పాలకుర్తి: బీఆర్ఎస్ పాలకుర్తి అభ్యర్థి దయాకర్‌రావు నామినేషన్ వేసిన అనంతరం బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు మేడారపు సుధాకర్ రూపొందించిన 'పండు కదిలే ఎర్రబెల్లి దండు కదిలే రామక్క' పాటల సీడీ ఆవిష్కరించారు. ఎర్రబెల్లి ఉషాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సిబ్బంది చర్యలు చేపట్టాలి



దేవరుప్పుల: సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండేలా ఆరోగ్య సిబ్బంది చర్యలు చేపట్టాలని ఇన్‌చార్జ్ డాక్టర్ భాస్కర్ సూచించారు. సోమవారం మండల ఆరోగ్య కేంద్రంలో సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మి అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో పారిశుధ్య లోపం లేకుండా గ్రామ పంచాయతీలకు గుర్తుచేస్తూ దోమల నివారణకు పాటుపడాలన్నారు. పలు రకాల వ్యాక్సిన్లు సజావుగా నిర్వహిస్తూ ఫార్మెట్ వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు.

కల్వర్టులో దిగబడిన లారీ



బచ్చన్నపేట: జనగామ–బచ్చన్నపేట రహదారిపై కల్వర్టు వద్ద అదుపు తప్పి లారీ దిగబడిన సంఘటన మండలంలోని తమ్మడపల్లి వద్ద సోమవారం చోటుచేసుకుంది. రోడ్డు నిర్మాణ పనుల్లో భాగంగా తమ్మడపల్లి వద్ద ఉన్న పాత కల్వర్టు స్థానంలో కొత్త కల్వర్టు నిర్మిస్తున్నారు. వాహనాలు వెళ్లడానికి రోడ్డు పక్కన చదును చేశారు. జనగామ వైపు నుంచి పెద్ద లారీ స్టీల్ రాడ్ల లోడ్‌తో బచ్చన్నపేట వైపు వెళ్తూ కల్వర్టు నిర్మాణ పనుల్లో దిగబడింది. దాంతో జనగామ, బచ్చన్నపేట పట్టణాలకు వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. రోడ్డు కాంట్రాక్టర్లు వెంటనే పొక్లెయినర్ తెప్పించి దిగబడిన లారీని బయటకు తీయడంతో వాహనాల రాకపోకలు సాగాయి.

లక్ష్మీనర్సింహస్వామి పల్లకీసేవ



జఫర్‌గఢ్: మండల కేంద్రంలో పడమర కొండ దిగువన ఉన్న లక్ష్మీనర్సింహ సీతారామచంద్ర స్వామి ఆలయంలో స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి పల్లకీసేవ కనులపండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవాయిద్యాలు, భక్తుల భజనసంకీర్తనల మధ్య స్వామివారి ఉత్సవ విగ్రహాలతో ఊరేగింపు తీశారు. కార్యక్రమంలో ఆలయ పూజారులు వెంకటాచార్యులు, శ్రీనివాసచార్యులు, కృష్ణమచార్యులు పాల్గొన్నారు. కాగా, పుష్పయాగం, ధ్వజావరోహణం, ఆరగింపు, తీర్థగోష్ఠితో స్వామి వారి బ్రహ్మోత్సవాలు ముగియనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

రాజకీయ లబ్ధి కోసమే అనుచిత వ్యాఖ్యలు

పాలకుర్తి టౌన్: రాజకీయ లబ్ధికోసం ముదిరాజ్‌లను కించపరిచే విధంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ముదిరాజ్ సంఘం నాయకులు దాసరి మధు, మామిండ్ల యాకయ్య, జీడీ సమ్మయ్య, శోభన్‌బాబు ఆరోపించారు. సోమవారం మండల కేంద్రంలోని మత్స్యకార్మిక సంఘం భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. నాయుకులు సంకటబోయిన రమేష్, జీడి మనోహర్, శోభన్,అశోక్, నాగరాజు, ఆంజనేయులు, మధు, సురేష్ ,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి



ర్యాలీ తీస్తున్న ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు

జనగామ రూరల్: ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సామాజిక వైద్యాధికారి రెహమాన్ అన్నారు. సోమవారం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఏఎన్ఎంలు ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రజాస్వామ్యాన్ని పటిష్టపరిచేందుకు ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు లావణ్య, నీలిమ, ఉపేంద్ర, అనిత, మంగ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

బీసీ ఆత్మగౌరవ సభను విజయవంతం చేయండి



చిల్పూరు: మాట్లాడుతున్న ఉపేందర్



బచ్చన్నపేట: మాట్లాడుతున్న సోమిరెడ్డి

చిల్పూరు: నేడు(మంగళవారం) హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించే బీసీ ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ గంటె ఉపేందర్ యాదవ్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో సోమవారం పార్టీ మండల అధ్యక్షుడు పెండ్యాల దిలీప్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం బీసీల గురించి ఆలోచించలేదని మొదటి సారిగా బీజేపీ ప్రభుత్వం బీసీ డిక్లరేషన్ చేయడం, సీఎంను ప్రకటించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మంద వెంకన్న యాదవ్, మధు, శ్రీనివాస్, ప్రశాంత్, రమేష్, శంకర్, పన్నీరు అశోక్, సాదం భీమయ్య, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు సముచిత స్థానం

బచ్చన్నపేట: దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బీజేపీలో బీసీలకు సముచిత స్థానం కల్పిస్తున్నారని ఆ పార్టీ మండల అధ్యక్షుడు సద్ది సోమిరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. బీసీలకు రాజ్యాధికారం, బీసీ సీఎం నినాదంతో హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో మంగళవారం నిర్వహించే ఆత్మగౌరవ సభకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జూకంటి గణేష్, ఉపాధ్యక్షుడు పెండెం నాగేష్, పోతుల వెంకటేష్, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

జయప్రదం చేయాలి

దేవరుప్పుల: ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ఈ నెల 11న హైదరాబాద్‌లో తలపెట్టిన విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పడమటింటి నర్సింహ పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం చిన్నమడూరులో మహాసభ వాల్ పోస్టర్ ఆవిష్కరించి కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రవీందర్, యాదగిరి, నరసయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మరింత అభివృద్ధికి కృషి



జనగామ: మాట్లాడుతున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి



బచ్చన్నపేట: మాట్లాడుతున్న రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ రమణారెడ్డి

- ఆశీర్వదించి గెలిపించండి
- బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి

జనగామ: జనగామ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని విజయ ఫంక్షన్ హాల్‌లో సోమవారం 3, 4, 5 వార్డుల కాలనీ ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు సీఎం కేసీఆర్ తనను ఇక్కడకు స్వయంగా పంపించారని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో జనగామ ప్రాంతం ముందుండి పోరాటం చేసిందని చెప్పారు. జిల్లాలో ఒక్కో ఊరికి ఒక్కో చరిత్ర ఉందని, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య లాంట యోధులు జన్మించిన పుణ్యభూమి అని పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం, నక్సలైట్ ఉద్యమం, స్వరాష్ట్రం కోసం తొలి, మలి దశ పోరాటంలో జనగామ ప్రాంతం ముఖ్యభూమిక పోషించిందని తెలిపారు. ఈ ప్రాంత పేద ప్రజల జీవన విధానం మార్చడానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని అన్నారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో రూ.కోటి నిధులతో సీసీ రోడ్లు వేయిస్తామని చెప్పారు. తనను ఆశీర్వదించి గెలిపిస్తే, వచ్చే ఐదేళ్లలో జనగామను గజ్వేల్, సిద్దిపేటకు దీటుగా తీర్చి దిద్దుతామని వివరించారు. అభివృద్ధి ఎలా చేయాలనే దానిపై తనకు ఆలోచన ఉందని వివరించారు.



టీ స్టాల్ వద్ద ప్రచారం చేస్తున్న ఎంపీపీ కళింగ రాజు



జనగామ:పెంబర్తిలో ప్రచారం చేస్తున్న రేఖ

అభివృద్ధి చేసే నాయకుడిని ఆదరించాలి

బచ్చన్నపేట: నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే నాయకుడిని అసెంబ్లీ ఎన్నికల్లో ఆదరించాలని రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఇర్రి రమణారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిని రెండు సార్లు అత్యధిక మెజార్టీతో గెలిపించుకున్నట్లే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని కూడా గెలిపించుకోవాలన్నారు. మండల అధ్యక్షులు బొడిగం చెంద్రారెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు వడ్డెపల్లి ఉపేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, కోఆప్షన్ సభ్యుడు షబ్బీర్, సర్పంచ్ కోనేటి స్వామి, నాయకులు పాల్గొన్నారు.

'పల్లా' తరఫున ప్రచారం

జనగామ/జనగామ రూరల్: పల్లా రాజేశ్వర్‌రెడ్డి తరఫున ఎంపీపీ మేకల కలింగ రాజు, పెంబర్తి ఉప సర్పంచ్ రేఖరాజు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి, ప్రస్తుత మేనిఫెస్టోలో పొందు పర్చిన కార్యక్రమాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. మేకల రామకృష్ణ, కోమ్మురాజు, యాకన్న, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలోనే రాష్ట్రం సుభిక్షం



బచ్చన్నపేట: కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన కొన్నె నాయకులు



చేర్యాల(సిద్దిపేట): కొమురవెల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న ప్రతాప్‌రెడ్డి

- అవినీతి రహిత పాలన అందిస్తా..
- పార్టీ జనగామ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

చేర్యాల(సిద్దిపేట): రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే కాంగ్రెస్ పాలన రావాలని ఆ పార్టీ జనగామ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని చుంచనకోట, వీరన్నపేట, ముస్త్యాల గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మీ ప్రాంత బిడ్డగా ఆదరించి గెలిపిస్తే నియోజకవర్గ ప్రజలకు అవినీతి రహిత పాలన అందిస్తానని పేర్కొన్నారు. ఎందరో ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్న తెలంగాణ ఒక కుటుంబం చేతిలో బందీ అయిందన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం రావాల్సిన అవసరముందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీలను ప్రజలకు అందిస్తామని వివరించారు. కార్యక్రమంలో జెడ్పీ ఫ్లోర్ లీడర్ గిరి కొండల్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ మచ్చ వరలక్ష్మి, పార్టీ మండల అధ్యక్షుడు ఆది శ్రీనివాస్, పీఏసీఎస్ డైరెక్టర్ కొమ్ము రవి, నాయకులు నర్సింగరావు, పరమేశ్వర్, భాస్కర్‌రెడ్డి, బాల్‌రెడ్డి, యాదగిరి, మల్లేశం, స్వామి, రాకేశ్‌కృష్ణ, జయ, శ్రీకాంత్, సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు.

'పల్లా' అవినీతిపరుడు

ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిని మించిన అవినీతిపరుడు పల్లా రాజేశ్వర్‌రెడ్డి అని కాంగ్రెస్ జనగామ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. సోమవారం కొమురవెల్లి మల్లన్న క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం మండల కేంద్రంతో పాటు రసులాబాద్, రాంసాగర్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. అనంతరం వివిధ పార్టీల నుంచి 400 మంది కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



చుంచనకోటలో మాట్లాడుతున్న కొమ్మూరి

హామీలను విస్మరించారు..

బచ్చన్నపేట: బీఆర్ఎస్ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ విస్మరించిందని, అలాంటి పార్టీ నాయకులకు తగిన బుద్ధి చెప్పాలని కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల పరిధి పడమటికేశ్వాపూర్, కొన్నె, గోపాల్‌నగర్ గ్రామాలకు చెందిన వివిధ పార్టీలకు చెందిన 200 మంది నాయకులు కాంగ్రెస్‌లో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. సర్పంచ్ గిద్దెల రమేష్, నాయకులు నల్లగొని బాలకిషన్‌గౌడ్, కోడూరి మహాత్మాచారి, జంగిడి విద్యానాథ్, పిట్టల ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.

మహిళా కాంగ్రెస్ ప్రచారం..

జనగామ: కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి గెలుపునకు మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో పట్టణంలోని పలు వార్డుల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. భువనగిరి మహిళా కాంగ్రెస్ అబ్జర్వర్ శాంతా, కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కోడలు కొమ్మూరి దివ్య, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిర, మున్సిపల్ కౌన్సిలర్ వంగాల కల్యాణి ఆధ్వర్యంలో కురుమవాడ, వీవర్స్ కాలనీలో ప్రచారం చేస్తూ కాంగ్రెస్ ఇచ్చిన హామీ ఆరు గ్యారంటీ స్కీంలను వివరించారు. ప్రజా సంక్షేమ పాలన రావాలంటే కాంగ్రెస్ చేయి గుర్తుకు ఓటు వేసి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని భారీ మెజార్టీతో ఆశీర్వదించాలని కోరారు. ఆలేటి లక్ష్మి, సుంకరి నిర్మల, కాముని జయ, విజయ లక్ష్మి, బిర్రు చందన, బిర్రు శ్రీలత, మునిబేగం, కుకట్ల సుజాత, బీమానాథం చందన ఎనగందుల లావణ్య, వంగాల మల్లారెడ్డి, ఆలేటి సిద్దిరాములు, జాయ మల్లేష్, బోరెల్లి సిద్దులు, బిర్రు సత్యనారాయణ, ఎనగందుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



జనగామ: ఇంటింటా ప్రచారం చేస్తున్న కొమ్మూరి కోడలు దివ్య

కాంగ్రెస్‌లో చేరిక

పాలకుర్తి టౌన్: మండలంలోని ఎస్సీ కాలనీకి చెందిన 80 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు సోమవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్వినిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, ఎంపీటీసీ కమ్మగాని పుష్పలీల నాగన్న తదితరులు పాల్గొన్నారు.

దేవరుప్పుల: కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి సమక్షంలో దేవరుప్పులకు చెందిన బీఆర్ఎస్ జాగృతి మండల అధ్యక్షుడు పులిగిళ్ల వెంకన్న గొల్లపల్లి మాజీ ఉపసర్పంచ్ తీగల యాకన్న తదితరులు కాంగ్రెస్‌లో చేరారు.

కొడకండ్ల: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు సోమవారం పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నర్సింగాపురం గ్రామానికి చెందిన మధు, వెంకన్న, కొడకండ్లకు చెందిన కృష్ణ, బోడోనికుంట తండాకు చెందిన వార్డుసభ్యులు రామోజీ, వస్రాంల ఆధ్వర్యంలో గిరిజనులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సురేష్‌నాయక్, రాజేష్‌నాయక్, సోమనర్సయ్య, అబ్దుల్లా తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌లోకి మాజీ సర్పంచ్ దస్రూనాయక్



రఘునాథపల్లి: మండలంలోని లక్ష్మీతండా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ నాయకుడు ముడావత్ దస్రూనాయక్ సోమవారం కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. దస్రూనాయక్‌తో పాటు పలువురు కాంగ్రెస్‌లో చేరగా వారికి జగదీష్‌చందర్‌రెడ్డి పార్టీ కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. రవిగౌడ్, హయతలి, నాగరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ కృషితో తెలంగాణ సమగ్రాభివృద్ధి



కొడకండ్ల: సీఎం కేసీఆర్ కృషితోనే తెలంగాణ రాష్ట్రం సమగ్రాభివృద్ధి సాధించిందని ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ సుధాకర్‌రావు అన్నారు. సోమవారం మండలంలోని ఏడునూతుల, రంగాపురం, రామన్నగూడెం, మొండ్రాయి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశాల్లో ఆయన మాట్లాడారు. నర్సింగాపురం గ్రామానికి చెందిన గోపాల్, శ్యాంసుందర్, మల్లయ్యలు కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. వెంకటేశ్వర్‌రెడ్డి, యాకయ్య, రామోజీ, భానుకిరణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారం ముమ్మరం

సాక్షి నెట్‌వర్క్: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్యే అభ్యర్థులు ఆయా నియోజకవర్గాల్లో సోమవారం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. జనగామ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి ఆరుట్ల దశమంతరెడ్డి, సీపీఎం అభ్యర్థి మోకు కనకారెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, బీజేపీ అభ్యర్థి డాక్టర్ గుండె విజయరామారావు, పాలకుర్తిలో కాంగ్రెస్ అభ్యర్థి మామిడాల యశస్వినిరెడ్డి ఇంటింటా తిరిగి తమకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఘన్‌పూర్‌లో బేడబుడిగ జంగాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో కడియం పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా బలగం సినిమా ఫేమ్ మొగిలయ్యను ఘనంగా సన్మానించారు. ఆయా కా ర్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు ధరావత్ రాజు, ఉడుగుల రమేష్, సొడ రమేష్, బల్లా శ్రీనివాస్, కొంతం శ్రీనివాస్, తాటికొండ సురేష్, గన్ను నర్సింహులు, పర్వతం సారయ్య, రడపాక సుదర్శన్, ఇల్లందుల బేబి, సంపత్‌రెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీధర్‌రావు, విజయరావు, కృష్ణ, ఐలోని అంజిరెడ్డి, యుగేందర్‌రెడ్డి, శ్రీను పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

రాజీనామా

దేవరుప్పుల: పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి తీరుకు నిరసనగా పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్టు కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు కాసాని ఎర్రయ్య, అల్లం ప్రదీప్‌రెడ్డి తెలిపారు. గత కొంత కాలంగా పౌరసత్వం రాదని తెలిసి తనకే అభ్యర్థిత్వం వస్తుందని పార్టీని నమ్మబలికి ఝాన్సీరెడ్డి తన కోడలుకు టికెట్ ఇప్పించుకున్న తరుణంలో కొంతమందిపై కావాలని వివక్ష చూపడంతో విరక్తిచెంది జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి రాజీనామా పత్రాన్ని అందించినట్టు పేర్కొన్నారు.

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



కొడకండ్ల: పోషకాహారం తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంగా ఉండొచ్చని ఆయుష్ డాక్టర్ ప్రీతి అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని టీఎస్ఆర్ఎస్ బాలికల గురుకులంలో ఆయుర్వేదిక్ గైనకాలజీ వైద్య శిబిరాన్ని నిర్వహించి ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. అనంతరం డాక్టర్ ప్రీతి ఆధ్వర్యంలో విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కోటిలింగం, గురుకుల సిబ్బంది పాల్గొన్నారు.

మండల సభ వాయిదా



నర్మెట: మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ తేజావత్ గోవర్దన్ అధ్యక్షతన సోమవారం ఏర్పాటు చేసిన మండల సర్వసభ్య సమావేశం వాయిదా పడింది. కోరం లేకపోవడం, ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అభివృద్ధి కార్యక్రమాలపై చర్చలు, తీర్మానాలకు వీలు లేనందున సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు, తిరిగి వచ్చేనెలలో నిర్వహించబడుతుందని ఎంపీపీ తెలిపారు. ఎంపీడీఓ ఎండీ ఖాజామొహీనొద్దీన్, వైస్ఎంపీపీ మంకెన ఆగిరెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కళ్యాణం మురళి, బొమ్మకూర్ సర్పంచ్ బానోత్ శంకర్‌నాయక్, ఎంపీటీసీ– 2 ముక్కెర యాదమ్మ, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

'ఓటమి భయంతోనే విమర్శలు'



మాట్లాడుతున్న కొలిపాక సతీష్

స్టేషన్‌ఘన్‌పూర్: సాధారణ ఎన్నికల్లో ఓడిపోతాననే భయంతోనే బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తున్నారని పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల నరేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వరంగల్ వెస్ట్ ఇన్‌చార్జ్ కొలిపాక సతీష్ అన్నారు. డివిజన్ కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీపై, కడియంపై మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులను గ్రామాల్లో నిలదీయాలని కడియం వ్యాఖ్యలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. నీతివంతుడనని, ఎలాంటి అవినీతికి పాల్పడలేదని చెప్పే కడియం ధైర్యం ఉంటే తాను ఏ అవినీతికి పాల్పడలేదని దేవాలయంలో ప్రమాణం చేయాలని ఆయన సవాల్ చేశారు. పార్టీ జిల్లా కార్యదర్శి చింత ఎల్లయ్య, గట్టు కోటేశ్వర్, రేండ్ల యాదగిరి, రేండ్ల సమ్మయ్య, జ్యోతిరెడ్డి, మౌనిక, ఎం.శ్రీనివాస్, జంపాల శ్రీను, మహేష్, రమేష్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.